

# విశాలాంధ్ర అనకాపల్లి

పేజి నెం. 6

శుక్రవారం 23, మే 2025


## రూ.61లక్షలతో అన్న క్యాంటీన్

### హోం మంత్రి వంగలపూడి అనిత

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయక రావుపేట పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ వద్ద రూ.61లక్షలతో అన్న క్యాంటీన్ నిర్మించనున్నట్లు రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈమేరకు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి అన్న క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పేదలకు రూ.5 లకే భోజనం అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అధికారం లోకి రాగానే కార్పోరేషన్, మున్సిపాలిటీల్లో అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేశారన్నారు.

మేజర్ పంచాయతీల్లో కూడా అన్న క్యాంటిన్లు ఏర్పాటు చేయాలని ఉద్దేశ్యంతో గతంలో పాయక రావుపేటలో నిర్మా ణం చేపట్టిన ప్రదేశంలో పున: నిర్మాణం చేసినట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం హయాంలో అన్న క్యాంటిన్లు మూసేసి పేదవాడికి తిండి లేకుండా చేశారని విమర్శించారు. నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మరో అన్న క్యాంటిన్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాడుగుల నియోజవర్గానికి నిధుల కేటాయింపులో వివక్ష

### మినీ మహానాడులో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఆవేదన

విశాలాంధ్ర - యస్.రాయవరం: జిల్లాలో అత్యంత వెనుకబడిన మాడుగుల నియోజక వర్గానికి నిధులు కేటాయింపులో వివక్ష కనపడు తుందని మాడుగుల శాసనసభ్యులు మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. అడ్డ రోడ్డులో జరిగిన మినీ మహానాడు సభలోని ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని వెనుకబడిన నియోజకవర్గం ఉన్న మాడుగుల చోడవరం కు అన్ని నియోజకవర్గాల కన్నా తక్కువ నిధులు కేటాయిస్తున్నారని దానివల్ల ప్రజలకు అభివృద్ధి చేసే అవకాశం తగ్గుతుందని అన్నారు. అందరికీ సమానంగా నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎటువంటి పారిశ్రామిక అభివృద్ధి లేదని సాగునీటి జలాశయాలు ఉన్నాయని అందులోని రైవాడ జలాశయం ఉందని అభివృద్ధి నిధులు కేటాయించాలన్నారు. మూడు నియోజకవర్గాలకు సంబంధించిన చోడవరం లో ఉన్న గోవాడ చక్కెర కర్మాగారం ఆధునీకరణ చేసి రైతులను ఆదుకో వాలని అన్నారు. నియోజవర్గంలో ఎటువంటి పరిశ్రమలు లేవని సి ఎస్ ఆర్ నిధులు రావని పలుమార్లు జిల్లా సమావేశాల్లో చెప్పిన అధికారులు గాని మంత్రులు గాని పట్టించుకోవడంలేదని అన్నారు. తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఏదో పని చేయాలని ఉద్దేశంతో ఉండే తనలాంటి వ్యక్తికి నిధులు ఇచ్చే విధంగా మంత్రులు చొరవ

చూపాలని కోరారు. బహిరంగ గా జరిగే పార్టీ సమావేశంలో బండారు చేసిన వ్యాఖ్యలపై పలువురు చర్చించుకున్నారు.

## వైసీపీ హయాంలో టీడీపీ కార్యకర్తలపై కక్షసాధింపు

### జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర

### అట్టహాసంగా జిల్లా టీడీపీ మినీ మహానాడు

విశాలాంధ్ర - యస్.రాయవరం: గత వైసీపీ ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పాటు టీడీపీ కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని అనకాపల్లి జిల్లా ఇంచార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. గురువారం మండలంలోని అడ్డురోడ్డు సమీపంలో జాతీయ రహదారి పక్కన జిల్లా టీడీపీ మినీ మహానాడు నిర్వహి ంచారు. ముందుగా టిడిపి పార్టీ జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గతంలోని టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపించి ఇబ్బందులు గురి చేశారని అన్నారు. అప్పటి ప్రతిపక్ష నాయకుడు ప్రస్తుత ముఖ్యమంత్రిపై తప్పుడు కేసు నమోదు చేసి అరెస్టు చేశారని అన్నారు. దేశంలోనే ఏ రాష్ట్రంలోని విధంగా కోటి మంది సభ్యత్వం గల పార్టీ టీడీపీ అని పార్టీ అభివృద్ధి కోసం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం అనేక పార్టీ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమరావతి పోలవరం ప్రాజెక్టు వంటి ముఖ్యమైన వాటిని నిర్లక్ష్యంగా వదిలేయడం జరిగిందని ఇప్పుడు అమరావతి అభివృద్ధితోపాటు పోలవరం ప్రాజెక్టు పనులు కూడా జరుగుతున్నాయని అన్నారు.

**చంద్రబాబు సహకారంతో పారిశ్రామిక అభివృద్ధి**

**రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర హోంశాఖ మంత్రి పాయకరావుపేట నియోజకవర్గం శాసన సభ్యురాలు వంగలపూడి అనిత అన్నారు. నియోజవర్గంలో నిరుద్యోగ సమస్య పరిష్కరించే విధంగా తన వంతు కృషిలో భాగంగా రాష్ట్ర నక్కపల్లి వద్ద బల్క్ డ్రగ్ పరిశ్రమ, ప్రైవేట్ స్టీల్ ప్లాంట్ మినీ పోర్ట్ వంటి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతానికి విమానాశ్రయం కూడా వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. కష్టపడ్డ కార్యకర్తకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని వారికి కూడా పదవులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సినిమా చూపిస్తానని చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ మొన్నటి ఎన్నికల్లో ప్రజలు మీకు సినిమా చూపించారని అది గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం పలువురు కార్యకర్తలను సన్మానించారు. మహానాడులోని పలు తీర్మానాలకు ఆమోదించి రాష్ట్ర మహానాడుకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, చోడవరం ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, జిల్లా టిడిపి అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, మాజీ ఎమ్మెల్యేలు గండి బాబ్జి, పీలా గోవింద సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, టిడిపి జిల్లా సీనియర్ నాయకులు ప్రగడ నాగేశ్వరరావు, బుద్ధ నాగ జగదీశ్వరరావు, మల్ల సురేంద్ర, టిడిపి నియోజకవర్గ కో కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్, మండల శాఖ అధ్యక్షులు అమలకంటి అబద్ధం ,గింజల లక్ష్మణరావు పాల్గొన్నారు.

## దళిత వాడలో పనిచేయని కుళాయిలు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలోని గంటి కొర్లం గ్రామం ఎస్సీ కాలనీలో రోజులుగా మంచినీటి కుళాయిలు పనిచేయడం లేదని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. కుళాయిలు ఉన్న సరే చేతిబోరు ద్వారా నీటి కోసం వెళ్లవలసి వస్తుందని, వృద్ధులు, గర్భిణీలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఎండైనా, వర్షం అయినా నీళ్లు తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడవలసి వస్తుందని ఇకనైనా అధికారులు స్పందించి తమ వీధిలో కుళాయిలు బాగుపరచాలని కోరుతున్నారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్

### ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

విశాలాంధ్ర - సబ్బవరం: ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. మండలంలోని స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. మండలంలో వివిధ గ్రామాల నుండి పలు సమస్యలపై వచ్చిన ఫిర్యాదులు, వినతి పత్రాలను సుమారు 126 అర్జీలను స్వీకరించారు. ఇందులో ముఖ్యంగా రెవెన్యూ సమస్యలు, భూ ఆక్రమణలు, చెరువులు గెడ్డ వాగులు ఆక్రమణకు సంబంధించిన ఫిర్యాదులు, పెన్షన్ మంజూరు కొరకు, తాగునీటి సమస్య కొరకు, రోడ్లు, డ్రైన్లు, కలవర్టు నిర్మాణం, కరెంటు సమస్యలు పై సబ్బవరం మండలంలో సంబంధించి వివిధ గ్రామాలకు మౌలిక వసతులు ఏర్పాటు కోసం వివిధ సమస్యలపై అధిక సంఖ్యలో

ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అర్జీ దారుల నుంచి స్వీకరించిన సమస్యల పరిష్కరించాలని అధికారులు అందరికీ త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం ఎంపీడీవో పీ పద్మజ, తాసిల్దార్ బి. చిన్న కృష్ణ, సబ్బవరం సిఐ రామచంద్రరావు, కూటమి నాయకులు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకటరమణ సాలాపు వెంకటేశ్వరరావు కర్రీ కనకరాజు, గండి దుర్గాప్రసాద్, బంతి కోళ్ల పద్మ, పలు ప్రభుత్వ కార్యాలయాల శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కశింకోట: మండలంలోని చింతలపాలెం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద కశింకోట మండల జనసేన పార్టీ అధ్యక్షులు బుదిరెడ్డి చిన్న ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు మారుతి ఆధ్వర్యంలో లక్ష తమలపాకు పూజ, సహస్రనామ, అష్టోత్తర పంచామృత అభిషేకములు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ శాసనసభ్యులు అనకాపల్లి టీడీపీ ఇన్‌చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర, రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతీలు బాబు, విశాఖ ఉమ్మడి జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి, మాజీ వైస్ ఎంపీపీ వేగి గోపికృష్ణ, మాజీ డిసిసిబి డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు విచ్చేశారు. వారిని ఆలయ ధర్మకర్త చిన్నా ఆహ్వానించి శాలువాతో సత్కరించి స్వామివారి దర్శనం చేయించి తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం అన్న సమారాధన ప్రారంభించారు.

## టీడీపీ మండల అధ్యక్షులుగా చించలపు ప్రదీప్

విశాలాంధ్ర - పాయకరావుపేట: టీడీపీ పాయకరావుపేట మండల అధ్యక్షులుగా మండలంలోని శ్రీరాంపురం గ్రామానికి చెందిన చించలపు ప్రదీప్ (పద్దు) నియమితులయ్యారు. నియోజకవర్గంలోని అడ్డురోడ్డులో జరిగిన మినీ మహానాడులో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత టీడీపీ మండల అధ్యక్షులుగా చించలపు ప్రదీప్‌ను ప్రకటించారు. ప్రదీప్ ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడుగా ఉన్నారు. ప్రదీప్ ఎంపిక పట్ల పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## టీడీపీ పట్టణ అధ్యక్షులుగా యాళ్ళ వరహాలబాబు

విశాలాంధ్ర - పాయకరావుపేట: టీడీపీ పాయకరావుపేట పట్టణ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన యాళ్ళ వరహాలబాబు నియమితులయ్యారు. ఈమేరకు నియోజకవర్గంలోని అడ్డురోడ్డులో జరిగిన మినీ మహానాడులో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత టిడిపి పట్టణ అధ్యక్షులుగా యాళ్ళ వరహాలబాబును ప్రకటించారు. వరహాలబాబు గతంలో స్థానిక పాండురంగస్వామి దేవస్థానం చైర్మన్‌గా పనిచేశారు. యాళ్ళ వరహాలబాబు నియామకం పట్ల పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## పేదలకు నిత్యావసర వస్తువులు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: కోరుకొండ రామకృష్ణ వర్ధంతి పురస్కరించుకొని వారి స్నేహితులు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గొల్లపల్లి నాగు, ధనిశెట్టి సత్య మహేష్, గెద్దం చైతన్య, కంతం గంగ, అడపా బాలాజీ, బొక్కం నాయుడు, సాయి, సునీల్, రవీంద్ర, రఘు, రమేష్, అజయ్, చిన్న, విజయ్, భూషణం, నూకరాజు, కోనేటి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఐకమత్యాలకు ప్రతీక గ్రామ దేవతల పండగలు

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

విశాలాంధ్ర - అచ్యుతాపురం: గ్రామాలలో ప్రజల ఐక్యమత్యాలకు ప్రతీక గ్రామదేవతల పండగలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడకలో వెలసియున్న శ్రీ గంటాలమ్మ అమ్మవారు పండగ సందర్భంగా గురువారం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలందరూ ఐకమత్యంగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మేరుగు ప్రవీణ్ కుమార్, మేరుగు శ్రీనివాసరావు, సూరడ ధనరాజు, ధోని చంటి ఉన్నారు.

## ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలంలో హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎం.కోడూరు, జాలంపల్లి, కేజే.పురం తదితర గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆంజనేయస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలుచోట్ల అన్న సమారాధనలు చేశారు.

## వైభవంగా రాజు బంగారమ్మ తల్లి జాతర

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో లింగరాజుపాలెం గ్రామంలోని రాజు బంగారమ్మ తల్లి జాతర వైభవంగా జరిగింది. గురువారం ఉదయం నుంచి భక్తులు అమ్మవారి ఆలయం కు వచ్చి అమ్మవారు దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయడం తోపాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు. చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడంతోపాటు ఆలయం వద్ద భారీ అన్న సమారాధన ఏర్పాటు చేయడంతో భక్తులు వచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పిల్లల ఆసుపత్రి ప్రారంభం

విశాలాంధ్ర - కె.కోటపాడు : గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని తల్లి పిల్లల ఆసుపత్రి ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు అన్నారు. గురువారం కే.కోటపాడులో

ఆసుపత్రిని ప్రారంభించి మాట్లాడారు. స్త్రీల వైద్యనిపుణులు డాక్టర్ రోజా రాణి మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో ఆధునిక పరికరాలతో చికిత్స అందజేయడం జరుగుతుం దన్నారు. స్త్రీలకు సంబంధించి ఎలాంటి సమస్య అయినా అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించడం జరుగుతుందన్నారు. ఈ ప్రారంభోత్సవానికి పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు తరలివచ్చారు.

## దివ్యాంగులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - సబ్బవరం: దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయకర్త బి.శకుంతల కోరారు. మండలంలోని సిడబ్ల్యూఎస్ఎన్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఆమె దివ్యాంగ చిన్నారులను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె దివ్యాంగులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను గూర్చి వివరించి, ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న సదుపాయాలను వినియోగించు కోవాలని దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రులకు వివరించారు. అలాగే బడి ఈడు కలిగిన దివ్యాంగులు ఎవరైనా బడిలో తమ పేర్లు నమోదు కాకుండా బడిలో చేర్పించాలన్నారు.

## యలమంచిలిలో యోగాంధ్ర

విశాలాంధ్ర - యలమంచిలి: పురపాలక సంఘ పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటర్నేషనల్ యోగ డేను పురస్కరించుకుని ఈనెల 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. గురువారం యలమంచిలి పురపాలక సంఘ ఆవరణలో యోగ డే వేడుకలను మున్సిపల్ కమిషనర్ వారి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. యోగా గురువులు పర్యవేక్షణలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యోగ గురువులు యోగ యొక్క విశిష్టత తెలియజేసి అందరి చేత యోగాసనాలను వేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ, టిపిఒ, శానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు నిర్ణయం సరికాదు

విశాలాంధ్ర - పరవాడ: విశాఖ స్టీల్‌ప్లాంటులో కాంట్రాక్టు కార్మికులను తొలగించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంటులో జరుగుతున్న సమ్మెకు మద్దతుగా గురువారం పరవాడ ఫార్మాసిటీ సింహాద్రి కూడలిలో ఆందోళన చేశారు. కార్మికులకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో పోరాడి 32 మంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న ఉక్కు పరిశ్రమను మోడీ ప్రభుత్వం ప్రైవేట్ పరం చేసేందుకే అనేక కుట్రలు చేస్తుందని మండిపడ్డారు. స్టీల్ ప్లాంట్ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేసిన కార్మికులను, కార్మిక చట్టాలను ఉల్లంఘించి 4వేల మందిని తొలగించిందని, మరో 2600 మందిని తొలగించేందుకు స్టీల్ యాజమాన్యం ప్రయత్నాలు చేపడుతుంది ఆరోపించారు. అధికారంలోకి రాకముందు స్టీల్ ప్లాంట్‌ను పరిరక్షిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం కూడా తీరా అధికారం చేపట్టిన తర్వాత స్టీల్ ప్లాంట్‌ను రక్షించకపోగా నిర్వీర్యం చేసే విధంగా ఉద్యోగులను, కాంట్రాక్ట్ కార్మికులను తొలగిస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగ అప్పారావు, రమణ, రాము, అప్పారావు, అప్పలనాయుడు, తాతబాబు పాల్గొన్నారు.

రాంబిల్లి: స్టీల్ ప్లాంట్ కాంట్రాక్టు కార్మికుల తొలగింపును నిరసిస్తూ రాంబిల్లిలో సిఐటియు నాయకులు ఆందోళన నిర్వహించారు. గురువారం రాంబిల్లి నేవీగేట్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో విశాఖ స్టీల్ కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జి.దేవుడు నాయుడు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల ఉపాధి కాపాడు తామని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి 45 ఏళ్ల చరిత్ర కలిగిన, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు సెంటిమెంటుతో నడుస్తున్న విశాఖ స్టీల్ కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడం అంటే అంతకన్నా దుర్మార్గం మరొకటి లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోసం, స్టీల్ ప్లాంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల కోసం మేము ముందు నడుస్తామని, స్టీల్ ప్లాంట్ సాధన కోసం ఎంతకైనా ఉంటామని ప్రగల్భాలు పలికిన, బాబు, పవన్ కళ్యాణ్‌లకు వేలాది మంది కార్మికుల గోడు పట్టలేదా అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సిహెచ్ శివాజీ, బద్ది భాస్కరరావు, గంగరాజు, డి.కాశియా, భద్ర తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలను ఆల్ట్రా సౌండ్ స్కానింగ్‌కు రిఫర్ చేస్తే చర్యలు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి శాంతి ప్రభ

విశాలాంధ్ర - అనకాపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో గర్భిణీలు అర్హులైన వైద్యుల్ని సంప్రదించాలని, నాటు వైద్యులను ఆర్ఎంపీలను ఆశ్రయించవద్దని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. శాంతిప్రభ ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్ఎంపీలు గర్భిణీలను అల్ట్రా సౌండ్ స్కానింగ్ రిఫర్ చేయకూడదని, గర్భిణీలు బాలింతలు క్రమం తప్పకుండా వైద్యులు సలహా మేరకు ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచిత వైద్యం పొందడం వల్ల మాతృ, శిశు మరణాలు నియంత్రించవచ్చని, 9 నెలల గర్భిణీ కాలంలో రెండుసార్లు స్కానింగ్ చేయించుకోవచ్చునని, బిడ్డ పెరుగుదల తెలుసుకునేందుకు, జన్యు పరమైన వ్యాధులు, అంగవైకల్యం నిర్ధారించుకునేందుకుగాను గర్భిణీలు అర్హులైన వైద్యులను సంప్రదించి, వారి సలహా తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రభుత్వ పరిధిలో 18 ప్రైవేట్ పరిధిలో అరవై స్కానింగ్ సెంటర్‌లు సేవలందిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టు వారి ఆదేశానుసారం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం సెక్షన్ 22 ప్రకారం ప్రైవేటు స్కానింగ్ సెంటర్లు, మేనేజ్మెంట్స్ వారి సెంటర్‌కి సంబంధించి స్కానింగ్ ముందు గాని తర్వాత గాని లింగ నిర్ధారణ గురించి ఏ విధమైన ప్రచార మాధ్యమంలోనైనా ప్రకటనలు ఇచ్చినట్లయితే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ చట్టాన్ని అతిక్రమించిన వారికి ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని తెలియజేశారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణకు సంబంధించి ఆసుపత్రులు ఏ విధమైన అతిక్రమణలకు పాల్పడిన ప్రజలు 18004253365 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చునని ప్రకటనలో తెలిపారు.

## మినీ మహానాడుకు తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - కోటవురట్ల: ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డు సమీపంలో జరుగు జిల్లా స్థాయి టీడీపీ మినీ మహానాడు కార్యక్రమానికి మండలం నుండి తెలుగు తమ్ముడు గురువారం బయలుదేరి వెళ్లారు. కోటవురట్ల, కైలాసపట్నం, పందూరు, కె.వెంకటాపురం, కొడవటిపూడి, జల్లూరు, అన్నవరం మండల నలుమూలల నుండి తెలుగు తమ్ముళ్లు ఆటోలు, బైకులపై ర్యాలీగా తరలి వెళ్లారు. కోటవురట్ల మండల కేంద్రం నుండి జానకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జానకి హరి సారథ్యంలో తెలుగు తమ్ముళ్లు చేపట్టిన బైక్ ర్యాలీనీ హరి, జెండా ఊపి ప్రారంభించారు. కైలాసపట్నంలో భీముని మాణిక్యాలరావు ఆధ్వర్యంలో తెదేపా నాయకులు కార్యకర్తలు మినీ మహానాడుకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## జిల్లాలో యోగాంధ్రలో
# ప్రజలంతా భాగస్వాములు కావాలి

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

విశాలాంధ్ర - అనకాపల్లి కలెక్టరేట్: జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21 నుంచి జూన్ 21వ తేదీ వరకు గ్రామ, వార్డు, మండలం, జిల్లా కేంద్రంలో ప్రతి రోజు యోగాంధ్రా-2025 కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కాలెక్టరేట్ మినీ మీటింగ్ హాలు నుండి "యోగాంధ్ర 2025" మాసోత్సవాల నిర్వహణపై అన్ని మండలాల తహాశీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని.. "యోగాంధ్ర 2025"పై జిల్లాలో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, ముందస్తు ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. జూన్ 21న విశాఖపట్నం రామకృష్ణ బీచ్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి సమక్షంలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మన జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామ స్థాయి వరకూ జరిగే యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం జిల్లా స్థాయి నుండి మండల స్థాయి, గ్రామ స్థాయి నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లాలో మే 21 నుంచి జూన్ 15 వరకు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామని, జూన్ 16 నుంచి 21వ తేదీ వరకు గుర్తించిన ప్రాంతాల్లో డెమానిస్ట్రేషన్ ఉంటుందన్నారు. సాధారణ పరిపాలనా శాఖ అధికారులు, విద్యా, సచివాలయ, టూరిజం, క్రీడా, ఆయూష్ తదితర ప్రముఖ శాఖల కీలక భాగస్వామ్యం ఉంటుందని వెల్లడించారు. అందుకోసం ప్రత్యేక వెబ్ సైట్, యాప్ రూపొందించి అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు, ఈ నెల 26 నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. ప్రాథమిక దశలో అనగా మే 21 నుంచి 27వ తేదీ వరకు జిల్లా స్థాయిలో టీవోటీలను గుర్తించి శిక్షణ అందిస్తామని, 28వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు మండల లెవెల్ లో మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ ఉంటుందని, జూన్ 04 నుంచి 16వ తేదీ వరకు గ్రామ, వార్డు స్థాయిల్లో శిక్షణలు నిర్వహించాలన్నారు. మే 28 నుంచి జూన్ 03వ తేదీ వరకు జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, దానిలో భాగంగా వివిధ స్థాయిల్లో పోటీలు నిర్వహించి విజేతలకు సర్టిఫికేట్లు, బహుమతులు అందజేయాలన్నారు. జూన్ 16న ఫ్యామిలీ యోగా, 17న సీనియర్ సిటిజెన్లకు ప్రత్యేక యోగా, 18, 19వ తేదీల్లో ప్రత్యేక పోటీలు నిర్వహించాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా జిల్లా, మండల, గ్రామ, వార్డు స్థాయిల్లో కమిటీలు నియమించాలన్నారు. ప్రత్యేకించి మండల స్థాయిలో మహిళా స్వయం సహాయక సంఘాలు, ఉఒది హామీ కూలీలు, పట్టణ ప్రాంతాల్లో మెప్మా ఎస్ హెచ్ జీ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు.. మొదలైన శాఖలను సమన్వయం చేసుకోవాలన్నారు.జిల్లాలో పర్యాటక ప్రాంతాలైన 4 నియోజకవర్గల్లో జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమలను నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ నెల 27 న పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలం ముత్యాలంపాలెం పర్యాటక ప్రాంతంలో, జూన్ 2 న నర్సీపట్నం నియోజకవర్గం గొలుగొండ మండలం కె డి పేట ఎ ఎస్ ఆర్ పార్క్ వద్ద, జూన్ 9 న యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం ధనదిబ్బలో బుద్ధిష్ ప్రాంతం వద్ద, జూన్ 15 న పాయకరావుపేట నియోజకవర్గం ఎస్ రాయవరం మండలం రేవుపోలవరం బీచ్ ల వద్ద జరిగే యోగాంధ్ర కార్యక్రమనికి 1000 హాజరు అయ్యే విదంగా తగు ఏర్పాట్లు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన 3 నియోజకవర్గల్లో జూన్ 10 న ఉపాధి కూలీలతో మాడుగుల నియోజకవర్గం దేవరపల్లి మండలం రాయవాడ రిజైర్వాయిర్ వద్ద 1000 ఉపాధి హామీ కూలీలతో, జూన్ 18 న మాడుగుల నియోజకవర్గం చోడవరం లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక బృంద ల 1000 మంది మహిళలతో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆమే తెలిపారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో డి ఆర్ ఓ వై సత్యన్నారాయణ రావు, ఎస్ ఎ ఓ బి ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె మనో రమ, జిల్లా ఆయుష్ అధికారి కె లావణ్య, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, మూనిసిపల్ కమీషనర్లు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి

విశాలాంధ్ర- సబ్బవరం: మండలంలోని పలు గ్రామాలలో శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మారుతి జంషన్లో స్థానిక శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మాజీ ఎమ్మెల్యే అనిమిరెడ్డి అదీప్ రాజు, నియోజవర్గం వైసిపి నాయకులు గండి రవికుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. రావులమ్మపాలెం గ్రామంలో లక్ష్మి ఎంటర్ప్రైజెస్ అధినేత చొక్కాకుల వెంకటరావు, గ్రామ సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి,ఎంపిటిసి చొక్కాకుల గోవిందు ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామికి సింధూరం తమలపాకలతో ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. మొగలిపురం శివారు గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామికి వైసీపీ నాయకులు గండి రవికుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు అంతకాపల్లి గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ఉత్స కమిటీ ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు నిర్వహించారు. జోడిగుళ్ళ గ్రామంలో మాజీ సర్పంచ్ మండల సముద్రం ఆధ్వర్యంలో శ్రీ గదా ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఆదిరెడ్డిపాలెం, గుల్లేపల్లి, అమృతపురం తవ్వవానిపాలెం, నారపాడు బలిజపాలెం, ఆసకపల్లి,పైడివాడ,పైడివాడ అగ్రహారం గోటివాడ,ఆరిపాక, పెద యాతపాలెం, చిన్న యాతపాలెం, బంగారమ్మపాలెం గ్రామాలలో శ్రీ అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు పలు ఆలయాలు కమిటీ నిర్వాహకులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాలలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచలు,ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు ఆలస్య కమిటీ నిర్వాహకులు, కూటమి నాయకులు బలిరెడ్డి అప్పారావు,సాలాపు వెంకటేశ్వరరావు, కర్రీ కనకరాజు,బోకం స్వామి నాయుడు,కోరాడ శ్రీనివాసరావు, బంతికోళ్ల పద్మ, కిల్లి వెంకట సత్యనారాయణ,టి. శేఖర్,జట్టి ప్రసాద్,మంగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర- సబ్బవరం: మండలంలోని సబ్బవరం మేజర్ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా అర్హులైన పేద కుటుంబాల వారికీ దీపం-2 పథకము ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్ లు అందచేయుటకు శ్రీకారము చుట్టినారని, అందులో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వము గ్యాస్ సిలిండర్ ధర భరించి ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు. అందులో భాగంగా 2 వ విడతగా అందించే ఉచిత గ్యాస్ సిలిండర్ ను ఆయన చేతుల మీదుగా స్వయంవరపు పద్మ లక్ష్మి కుటుంబ సభ్యులకు అందచేసి,లబ్ధిదారుని ఇంటిలో వారే స్వయంగా టీ కాచి లబ్ధిదారుని తో కలిసి టీ త్రాగడం జరిగినది.ఈ కార్యక్రమములో తహసీల్దార్ బి.చిన్ని కృష్ణ , ఎంపీడీఓ పద్మజ , ఫౌర సరఫరాల ఉప తహసీల్దార్ లీలా శేషకుమారి , కూటమి నాయకులు బలిరెడ్డి అప్పారావు,ఇందల వెంకటరమణ,సాలాపు వెంకటేశ్వరరావు కర్రీ కనకరాజు బంతి కోళ్ల పద్మ, బైలపూడి దేముడు బాబు, మామిడి శంకర్రావు టీ. శేఖర్ మండల స్థాయి అధికారులు, ఉమ్మడి ఎన్ డి ఎ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మునగ పంటపై రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట: మండలంలోని ధరణి రైతు ఉత్పత్తిదారుని సంస్థ ఆధ్వర్యంలో వరప్రసాద్, స్టాఫ్ జగన్నాథ్, మండల ఏపీఎం రాజబాబు సీసీ.అకౌంటెంట్ సమక్షంలో మునగ పంటపై పట్ల కలిగే ప్రయోజనాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. మునగ పంట వల్ల కలిగే ప్రయోజనాల గురించి, భవిష్యత్తులో దాని యొక్క మార్కెట్ ధర గురించి, మరియు మునగసాగు వలన సంవత్సరానికి ఒక ఎకరానికి 5 లక్షలు నుండి 7 లక్షల ఆదాయం అభివృద్ధి వస్తుందని, ఈ మునగ పంట పూర్తిగా ఆర్గానిక్ ద్వారా పండించిన మునగ ఆకుకు దేశవ్యాప్తంగా, ప్రపంచ వ్యాప్తిగా. డిమాండ్ వలన మునగ సాగు ను బుచ్చయ్యపేట మండలంలో సాగు చేయుటకు వెలుగు ప్రాజెక్ట్ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నాను ఏపీఎం రాజబాబు తెలియజేశారు. అలాగే మునగపంట సాగు చేసుకునే రైతులకు మరియు సంఘం సభ్యులకు ఋణాలు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేసాము. మండలో రైతులందరూ, మునగసాగు చేసుకుంటే మార్కెట్ సదుపాయం కూడా కల్పిస్తామని డిపిఎం తెలిపారు.

# ఘనంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: హనుమాన్ జయంతి వేడుకలు పాయకరావుపేట మండలంలోని పలు గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాల వద్ద ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని లింగాలతోట కాలనీ వద్ద ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ఛార్జి గెడ్డం బుజ్జి, జనసేన నాయకులు తోట నగేష్ స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిఎస్ నారాయణ, నారపురెడ్డి పద్మావతి, జగ్గన్నదొర, శివలంక నాగమల్లి, గీసాల పద్మావతి, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గోపాలపట్నం శివారు పెద్దిరాజుపాలెంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జగతా శ్రీనివాస్ పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కట్టా త్రిమూర్తులు, కట్టా వీరబాబు, కొండ్ర రమణ, గొర్ల వెంకటరమణ, రాము తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పెంటకోట గ్రామంలో వైసీపీ మండల అధ్యక్షులు చిక్కాల రామారావు ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు.

# ఘనంగా ఆంజనేయస్వామి జయంతి

విశాలాంధ్ర - యస్.రాయవరం: మండలంలో పలు గ్రామాల్లోని ఆంజనేయస్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్.రాయవరం, దార్లపూడి, తిమ్మాపురం, గెడ్డపాలెం తదితర గ్రామాల్లో ఆంజనేయస్వామి ఆలయాలకు భక్తులు వచ్చి పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. దార్లపూడి ఎస్. రాయవరం గ్రామాల్లో అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడంతో భక్తులు వచ్చి అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.